క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు డీఎన్నార్



కలిదిండి(కైకలూరు): ప్రజలు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకుని మానసిక ప్రశాంతత పొందాలని ఏలూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. పోతుమర్రు గ్రామంలో పోలేరమ్మ ప్రతిష్ఠ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గురువారం హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గాదిరాజు వెంకట కిషోర్ మణికంఠ వర్మ (కిట్టు), ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తిక సమారాధన

పామర్రు: స్థానిక ప్రభుత్వ కళాశాల రోడ్డులోని 14వ వార్డులో కొల్లి చలమారెడ్డి నివాస గృహంలో కార్తిక మాసం సందర్భంగా కార్తిక వన భోజనాలను గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఉసిరి చెట్టు వద్ద పూజలు చేశారు. వెయ్యి మందికి అన్న సమారాధన కార్యక్రమం చేశారు. పామర్రు, పెదపారుపూడి మండలం ఎంపీపీలు దాసరి అశోక్‌కుమార్, గోగం సురేష్, పామర్రు వైస్ ఎంపీపీ ఆరుమళ్ల రమాదేవి, గ్రామ ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, ఏ శివారెడ్డి పాల్గొన్నారు.

కేడీబీ కృషి ప్రశంసనీయం

ఎలకుర్రు(పామర్రు): ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభివృద్ధికి కేడీబీ ట్రస్టు చేస్తున్న కృషి ప్రశంసనీయమని నిడిమోలు యూనియన్ బ్యాంక్ మేనేజర్ వినయ్ తేజ అన్నారు. ఎలకుర్రు గ్రామంలోని కాశీనాథుని దుర్గాంబ బుచ్చయ్య ట్రస్టు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం గురువారం నిర్వహించారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ట్రస్టు నిర్వాహకులు కాశీనాథుని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముగిసిన గ్రామోత్సవం

పామర్రు: గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రాములవారి గ్రామోత్సవం గురువారంతో ముగిసింది. శ్రీ వేణుగోపాల బృందావన భజన సమాజం ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. నాలుగు వేల మందికి అన్నసమారాధన చేశారు. రాముల వారి స్తంభాన్ని చలమారెడ్డి ఇంటి నుంచి ఊరేగింపుగా విష్ణాలయం వరకు తీసుకు వచ్చారు. ఆలయంలో పూజాది కార్యక్రమాలను నిర్వహించి రాముల వారి దీపపు స్తంభాన్ని ఆలయంలో పెట్టడంతో సమారాధనను ముగించారు. వైస్ ఎంపీపీ ఆరుమళ్ల రమాదేవి, భజన గురువు కొల్లి సత్యనారాయణరెడ్డి సభ్యులు రామిరెడ్డి, మనోహర్‌రెడ్డి, దేవిరెడ్డి మోహన్‌రెడ్డి, భీమవరపు సత్యనారాయణరెడ్డి, ఆరుమల్ల శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

ముదినేపల్లి రూరల్: తనకు న్యాయం చేయాలంటూ స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట అనుచితంగా ప్రవర్తించిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఊటుకూరుకు చెందిన పోసిన సురేష్ అనే యువకుడు ఒక కేసుకు సంబంధించి పోలీసులు తనకు అన్యాయం చేశారంటూ బూతులు తిడుతూ కత్తితో కోసుకుంటూ ఆత్మహత్య చేసుకుంటానని మంగళవారం రాత్రి పోలీస్‌స్టేషన్ వద్ద హల్‌చల్ చేశాడు. కానిస్టేబుల్ రామకృష్ణ స్టేషన్ వాచ్ చేస్తుండగా ఈ ఘటన జరిగింది. దీనిపై ఏఎస్సై ఆకుల శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

102 మద్యం సీసాలు స్వాధీనం

కైకలూరు: మండలంలో ఇద్దరు వ్యక్తుల నుంచి 102 అక్రమ మద్యం సీసాలను గురువారం స్వాధీనం చేసుకున్నారు. కైకలూరు ఫైర్ స్టేషన్ రోడ్‌లో ఎమ్మార్పీ ధర కంటే రూ.20 అదనంగా మద్యం సీసాలు విక్రయిస్తున్న ముద్రబోయిన లక్ష్మణ నుంచి 22 సీసాలు, కైకలూరు రూరల్ గ్రామం పల్లెవాడలో యాళ్ల సువర్ణరాజు నుంచి 80 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. టౌన్ సీఐ పి.కృష్ణ, ఎస్సై డి.వెంకట్‌కుమార్, కైకలూరు రూరల్ ఎస్సై వి.రాంబాబు వివరాలు వెల్లడించారు.

త్రో బాల్ రాష్ట్ర జట్టుకు ఎంపిక

నందివాడ: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా త్రోబాల్ జిల్లా సెలక్షన్స్ జెడ్పీ హెచ్‌ఎస్ గూడూరులో బుధవారం జరిగాయి. తమిరిశ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్ర జట్టులో ఆడేందుకు ఎంపికయ్యారు. 17 ఏళ్ల లోపు బాల, బాలికల విభాగాల్లో ఫణితేజ, మనోహర్ జోషి, తేజశ్రీ లక్ష్మి, గీతాంజలి, 14 ఏళ్ల లోపు బాలికల విభాగంలో కీర్తన, అనీషా, మనీషాలు ఎంపికైన వారిలో ఉన్నారు. విద్యార్థులతో పాటు, శిక్షణ ఇచ్చిన పీడీ ప్రసాద్, పీఈటీ మహేష్, పాఠశాల హెచ్‌ఎమ్ ప్రసాదరావు అభినందించారు.

తెగుళ్ల నివారణపై అవగాహన

కాజ(మొవ్వ): కాజ గ్రామంలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు రబీ సీజన్లో సాగు చేసే మినుము, పెసర విత్తనాల శుద్ధి, తెగుళ్లనివారణకు జాగ్రత్తలపై గురువారం రైతులకు అవగాహన కల్పించారు. గోఆధార ఉత్పత్తులైన ద్రవ జీవామృతం చేసి చూపించారు. ఎలుకల నిర్మూలనకు బ్రమోడైలోన్, నూకలు, నువ్వుల నూనె కలిపి ఎరలు ఏర్పాటు చేసే విధానాన్ని వివరించారు. రైతులు పేకేటి సీతారామిరెడ్డి, గొన్నూరు శ్రీధర్ రెడ్డి, మర్రివాడ పిచ్చిరెడ్డి, విద్యార్థినిలు బహతి, మానస, నిహారిక, శ్రీజ, జయశ్రీ పాల్గొన్నారు.

కియోస్క్ కనుమరుగు

- ఆర్ఎస్‌కేల్లో కియోస్క్ సేవలకు ఇక సెలవు
- కొత్త యాప్‌తో అరకొర సేవలతో అన్నదాతల అవస్థలు



వెణుతురుమిల్లిలో మూలన పడ్డ కియోస్క్

గుడ్లవల్లేరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో విజయవంతంగా అమలు అయిన ప్రతి పథకాన్ని కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తోంది. అలా నీరు గార్చటంలో భాగమే అప్పటి ఆర్బీకేలు, నేటి ఆర్ఎస్‌కేల్లో కియోస్క్ మిషన్లకు మంగళం పాడారు. ప్రస్తుత ప్రభుత్వం ఇలా చేయటంతో రైతుల నుంచి విమర్శలు వస్తున్నాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాల పేర్లను కూడా కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక మార్పులు చేస్తోంది.

గతంలో ఇలా..

సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేసేందుకు చూస్తోంది. రైతులకు అదే గ్రామంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులతో పాటు సాగుకు అవసరమైన సేవలను అందించేందుకు గత ప్రభుత్వం ఆర్బీకేలను ఏర్పాటు చేసింది. రైతులు తమకు కావలసిన వ్యవసాయ ఉత్పాదకాలను నేరుగా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేందుకు వీలుగా కియోస్క్‌లను కూడా ఆర్బీకేల్లో ఏర్పాటు చేసింది. రైతులకు కావలసిన యంత్ర పరికరాలు, పశువుల దాణా, మార్కెటింగ్ వంటి అన్ని రకాల సేవలు ఆన్‌లైన్‌లో పొందేందుకు వీలుగా గత ప్రభుత్వం ఆర్బీకేల్లో కియోస్క్‌లను అందుబాటులోకి తెచ్చింది. ఈ యంత్రాల ద్వారా రైతులు తమకు కావలసిన విత్తనాలు, పురుగు మందులు, యంత్ర పరికరాలను ఆన్‌లైన్‌లో ముందుగానే నమోదు చేసుకునేవారు. ఆయా ప్రాంతాల్లోని వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, పంటల యాజమాన్య పద్ధతులపై సమాచారాన్ని వీడియోల రూపంలో తెలుసుకునేవారు.

ప్రస్తుతం ఇలా..

ప్రస్తుత కూటమి ప్రభుత్వం కియోస్క్‌ల వినియోగాన్ని రైతులకు దూరం చేయటం ద్వారా వాటిని నిరుపయోగంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు రైతుల నుంచి విమర్శలు వస్తున్నాయి. కియోస్క్ స్థానంలోనే ప్రస్తుత ప్రభుత్వం ఒక యాప్‌ను ప్రవేశపెట్టింది. కానీ రైతులకు ఆ యాప్ సేవలు మొక్కుబడిగానే అందుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ సర్వర్లు పని చేయక పోవటంతో సచివాలయ సేవలు ఒక్కొక్కటిగా నిలిచిపోతున్నాయి. ఆర్బీకేల్లో ఉండే కియోస్క్‌ల సేవల స్థానంలో సీఎంఏఐడీ యాప్‌ను ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా రైతులకు అరకొర సేవలు అందుతున్నాయి. రైతు సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కియోస్క్ యంత్రాలను నిరుపయోగం చేయటం అన్యాయమని రైతులు విమర్శిస్తున్నారు.

మండలంలో 17 కియోస్క్‌లు..

మండలంలో 22 పంచాయతీలు ఉన్నాయి. 17 సచివాలయాలు ఏర్పడ్డాయి. దీనికి అనుగుణంగా 17 కియోస్కులను గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేసింది. వీటి ద్వారా వ్యవసాయశాఖ సిబ్బంది రైతులకు అవసరమైన సేవలు అందించారు. ప్రస్తుతం ఇవి వాడుకలో లేని కారణంగా మూలన పడ్డాయి.

ఇబ్బంది లేకుండా చూస్తున్నాం..

రైతులకు కియోస్క్‌ల ద్వారా అవసరమైన సేవలు అందించటం లేదు. రైతులకు మొబైల్‌లో వచ్చిన కొత్త యాప్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ సేవలను అందిస్తున్నాం.

– ఎల్.సునీల్, ఏవో



వైఎస్సార్ సీపీ పథకాల నిర్వీర్యమే లక్ష్యం..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను నిర్వీర్యం చేసే పనిలోనే ఉన్నారు. జగన్ సర్కార్ పెట్టిన పథకాలకే పేర్లు మారుస్తూ వాటిని అమలు చేస్తున్నారే తప్ప కూటమి పాలనలో రైతులకు ఒరగబెట్టిందేమీ లేదు.

– చందన నాగంనాయుడు, వైఎస్సార్ సీపీ సీనియర్ నేత వెణుతురుమిల్లి, గుడ్లవల్లేరు మండలం



కియోస్క్ సేవలు అందించాలి..

రైతులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన కియోస్క్ యంత్రం ద్వారా సేవలను అందుబాటులోకి తేవాలి. కూటమి ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన కొత్త యాప్‌ను కూడా అమలు చేయండి. ఈ రెండు సేవల వలన రైతులకు మేలే. కియోస్క్‌ను ఆపితే మాత్రం రైతుల వ్యతిరేకత తప్పదు.

– ముత్యాల దేవిడ్, రైతు, గుడ్లవల్లేరు మండలం

విద్యార్థులు కష్టపడి చదవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి



వింజరం ఎంపీయూపీ స్కూల్‌లో ప్రసంగిస్తున్న జడ్జి వీవీఎస్‌వీ లక్ష్మి

గుడివాడ టౌన్: విద్యార్థి దశలో కష్టపడితే భవిష్యత్‌లో మంచి జీవితం అనుభవిస్తారని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రాజేంద్రనగర్‌లోని టౌన్ హైస్కూల్‌లో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధానంగా విద్యార్థులు గురువులను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల పట్ల వినయం కలిగి క్రమశిక్షణతో విద్యనభ్యసించినపుడే ఉన్నత వ్యక్తిగా ఎదుగుతారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ప్యానల్ న్యాయవాదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

కైకలూరు: సమాజంలో నేటి బాలలే రేపటి పౌరులుగా మారతారని, విద్యార్థి దశ నుంచి ఉత్తమ గుణాలను అలవర్చుకోవాలని కైకలూరు సీనియర్ సివిల్ జడ్జి వీవీఎస్‌వీ లక్ష్మి చెప్పారు. బాలల దినోత్సవం సందర్భంగా వింజరం ఎంపీయూపీ స్కూల్‌లో విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంఈవోలు డి.రామారావు, వి.శ్రీనివాసరావు,న్యాయవాదులు పి.పవన్‌కాంత్, డి.శివప్రసాద్, హెచ్‌ఎం సునీత, పారా లీగల్ వాలంటీర్ రాంబాబు పాల్గొన్నారు. నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో భుజబలపట్నం ఉన్నత పాఠశాలలో 'యువతా మేలుకో-నడవడిక మార్చుకో' అనే అంశంపై నాటక ప్రదర్శన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కో-ఆర్డినేటర్ లీలావతి, గ్రామ సర్పంచ్ గురజాల రామతులసి, హెచ్‌ఎం లక్ష్మీరాజేశ్వరి, ఉపాధ్యాయులుపాల్గొన్నారు. కైకలూరు వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వైస్ ప్రిన్సిపాల్ డి.ఉదయ ప్రకాష్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. అధ్యాపకులు ఎం.హరిప్రసాద్, బి.వేదాంతం, ఉమాశంకర్ పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం



గుడ్లవల్లేరు: మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాల బాలికలకు అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో రెండు రోజులుగా నిర్వహించిన ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ మండల స్థాయి ఆటల పోటీల్లో విజేతలకు గురువారం డీవైఈఓ పద్మరాణి చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. ఈ పోటీలను వీక్యూబ్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించి బహుమతుల్ని అందించినట్లు ఎంఈఓలు జి.గోపాలరావు, జగన్‌మోహనరావు తెలిపారు. పేద విద్యార్థులకు క్రీడలను నిర్వహించి ప్రోత్సహించిన వీక్యూబ్ ఫౌండేషన్ అధినేత పామర్తి వీర రాఘవులును ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచి మేడేపల్లి రవికుమార్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, ఉప సర్పంచి త్రిపురనేని సురేష్, కేశన మహేష్, స్టాలిన్ మాస్టారు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

23న ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నిక

గుడివాడ ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం



గుడివాడ టౌన్: స్థానిక ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నిక ఈనెల 23వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ, స్టేడియం కార్యదర్శి జి.బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం ఆర్డీఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పాలక మండలి ఎంపికకు కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ బాలాజీ ఆదేశాల మేరకు ఈ ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో వైస్ చైర్మన్, జాయింట్ సెక్రటరి, 12 మంది కార్యవర్గ సభ్యుల ఎంపిక ఉంటుందన్నారు. 14వ తేదీ ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని, జాబితాపై అభ్యంతరాలను 16వ తేదిన స్వీకరిస్తామన్నారు. 18వ తేదీన తుది జాబితా ప్రకటిస్తామని తెలిపారు. 19న ఎన్నికల ప్రకటన, 22న నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. పోటీ అనివార్యం అయితే 23వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఎన్నిక జరుగుతుందన్నారు. అదే రోజు సాయంత్రం 4 గంటలకు లెక్కింపు ఉంటుందన్నారు. పోటీ లేని పక్షంలో ఏకగ్రీవ ఎంపిక ఉంటుందని తెలిపారు.

ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల వ్యాప్తంగా గ్రంథాలయాల్లో వారోత్సవాలను గురువారం ఉత్సాహంగా ప్రారంభించారు. తొలిరోజు బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఆయా గ్రంథాలయాల్లో గ్రంథ పాలకులతోపాటు పలువురు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించారు. బహుమతులు అందజేశారు. గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వక్తలు కోరారు.

–గుడివాడటౌన్/గుడ్లవల్లేరు/పామర్రు/తోట్లవల్లూరు/మొవ్వ/పమిడిముక్కల/పెదపారుపూడి



పామర్రులో గ్రంథాలయంలో..



పెదపారుపూడిలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం



జమీగొల్వేపల్లి గ్రంథాలయంలో..



గుడివాడ షా గులాబ్ చంద్ గ్రంథాలయంలో..



ముదినేపల్లి గ్రంథాలయంలో..



మండవల్లిలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం



కైకలూరు గ్రంథాలయంలో..



కలిదిండి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులు

హామీలు నెరవేర్చకపోగా ప్రజలపై భారం మోపుతారా?



గుడివాడలో ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు



పామర్రు తహసీల్దార్ కార్యాలయం ఎదుట..



తోట్లవల్లూరులో తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

- కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఎం నిరసన

గుడివాడ టౌన్: గత ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రజలపై భారం మోపే కార్యక్రమాలు చేపట్టారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సీపీ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా ప్రీ పెయిడ్ విద్యుత్ మీటర్లు ఏర్పాటు చెయ్యడం దుర్మార్గం అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రభుత్వం నుంచి పథకాల లబ్ధి అందకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటీవల వరదల కారణంగా పంట కుళ్లిపోయిందని, రైతులకు నష్ట పరిహారం ఇప్పటికి చెల్లించలేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. ఐద్వా కార్యదర్శి పి.రజిని, జీఎస్ఎస్.కుమారి, వి.సుధాకర్, ఆర్.కొండ, ఎస్.సమరం, సమీర్, ఎల్.సురేంద్ర, పి.అనిత తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గంగాధర ప్రసాద్, బుద్దుల



మొవ్వ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మురళీ, ముళ్లపూడి విల్సన్, వేము పెదబాబు, కే నాగ భూషణం, రామస్వామి పాల్గొన్నారు.

పామర్రు(తోట్లవల్లూరు): నిత్యావసర వస్తువుల ధరలను అదుపుచేసి 14 రకాల వస్తువులను రేషన్ డిపోల ద్వారా అందించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఉద్యోగాలను కల్పించాలని, ట్రూ అప్‌చార్జీలను ప్రభుత్వమే భరించాలన్నారు. ఉచిత ఇసుక సక్రమంగా అందించాలని, మద్యం దుకాణాలను, బెల్టు షాపులను అరికట్టాలని కోరుతూ నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. కె.కొండలబాబు, జె.లేసాబు, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. పలు సమస్యలపై వినతి పత్రాన్ని తహసీల్దార్ మస్తాన్‌కు అందజేశారు. శీలం నారాయణరావు, చేబ్రోలు బసవ పూర్ణ, బొల్లా సుబ్రమణేశ్వరరావు, ఉప్పలపు వెంకటాద్రి, కాకి రాజశేఖర్, కొడాలి కరుణాకరరావు, మద్దుల బసవరావు, సీహెచ్ సుబ్రహ్మణ్యం, తప్పిట లాజర్ పాల్గొన్నారు.

మండవల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యుడు కె.శ్రీనివాస్, పి.దావీదు, కె.జగదీష్, బొడ్డు ఆదామ్, యెహోషువా, రఫాయిల్, ఇంటి సురేష్ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: స్మార్ట్ మీటర్ల నూతన విధానం మాకొద్దంటూ సీపీఎం పార్టీ మండల నాయకుడు బి.వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.గురువారం ఆయన తహసీల్దార్ బి.లోకరాజుకు వినతిపత్రాన్ని సమర్పించారు. నిత్యవసరాల్ని దృష్టిలో పెట్టుకుని 15 రకాల సరుకులను రేషన్ ద్వారా తక్కువ ధరలకు పంపిణీ చేయాలని శ్రీనివాసరావు కోరారు. ఎం.ఏసురత్నం, బి.కుమార్ ఉన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



గుడివాడలో విచిత్ర వేషధారణలో విద్యార్థులు

మండవల్లి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పీవీఎస్ఎస్ ప్రసాద్ అధ్యక్షతన గురువారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. పోటీల్లో 30 మంది విజేతలకు సుధామ ఫౌండేషన్ సౌజన్యంతో మెమెంటోలు అందజేశారు. సుధామ ఫౌండేషన్ అధినేత సూధాబత్తుల విజయ్‌కుమార్ ఎస్ఎంసీ అధ్యక్షులు కృష్ణవేణి, ఎస్ఎంసీ కో-ఆప్షన్ సభ్యులు ముళ్లపూడి సత్తిబాబు పాల్గొన్నారు. పసలపూడి ఎంపీపీ స్కూల్‌లో నెహ్రూ జయంతి నిర్వహించారు. క్విజ్, వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం వై.సత్యనారాయణ, సునీత పాల్గొ న్నారు. చింతపాడు హైస్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.గెలిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, ప్రోత్సాహక సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. భైరవపట్నం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఐడీ కార్డులు, వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. దాతల సహకారంతో రూ.25 వేల విలువ గల ఊయల ఏర్పాటు చేసి ఎంఈఓ-1 దొడ్డ రామారావు, హెచ్‌ఎం ఎస్‌వీబీ సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. అయ్యవారిరుద్రవరం ప్రాథమిక పాఠశాలలో బంగారు బాల్యం ప్రతిజ్ఞ చేయించారు. పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం సీహెచ్ పిచ్చోడు, ఉపాధ్యాయిని ఎస్.జయశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్: నెహ్రూ చిత్రపటానికినివాళులర్పించారు. పెయ్యేరు ప్రాథమిక పాఠశాలలోఉపాధ్యాయులు బేతాళ రాజేంద్రప్రసాద్, సీహెచ్ చక్రధర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

గుడివాడ టౌన్: స్థానిక మాంటిస్సోరి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో చిన్నారులకు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించారు. సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో మాక్ ప్రభుత్వ పాలన కార్యక్రమం, ఆటల పోటీలు నిర్వహించారు. మున్సిపల్ ప్రైమరీ పాఠశాలలో శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

గుడ్లవల్లేరు: స్థానిక ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్లో నెహ్రూజయంతి. విచిత్ర వేషధారణలతో నృత్య ప్రదర్శనలు చేశారు. శ్రీ సాయి విద్యానికేతన్ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఎస్.ఐ ఎస్.వి.వి.సత్యనారాయణ వివిధ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి, ప్రిన్సిపాల్ సాతులూరు లీనా పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ సేవాభవన్‌లో వెల్‌బేబీ షో కార్యక్రమాన్ని చేపట్టారు. బహుమతులను అందించారు. లయన్స్ చైర్మన్ నిమ్మగడ్డ శశికళ, లయన్స్ మాజీ గవర్నర్ వై.పి.సి.ప్రసాద్ పాల్గొన్నారు.

భూ సమస్యలపై వినతి

గుడ్లవల్లేరు: రెవెన్యూ సర్వే అధికారులకు రైతుల నుంచి తమ భూములకు సంబంధించిన సమస్యలపై వినతులను అందించారు. గుడ్లవల్లేరు శివారు చెరువుపల్లికి సంబంధించిన రీసర్వే గ్రామసభను గురువారం నిర్వహించారు. రీసర్వే డీటీ రత్నకుమారి, మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

మండవల్లి: మండలంలోని పులపర్రు మండల ప్రాథమిక పాఠశాలలో పోలీసు సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్సై సీహెచ్ రామచంద్రరావు ఆదేశాల మేరకు గురువారం సైబర్ నేరాల నివారణలో యువత పాత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బాలల దినోత్సవం పురస్కరించుకుని మహిళా పోలీసు ప్రమీల, కాట్రగడ్డ శంకరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను జె.శ్రీరామరాజు, విద్యశ్రీ, ఎస్.రేవతి చేజిక్కించుకున్నారు. కాట్రగడ్డ శంకరరావు, హెచ్‌ఎం నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా పడిపూజ

ముదినేపల్లి రూరల్: మండలంలోని గురజలో అయ్యప్ప స్వాముల పడిపూజా కార్యక్రమం బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. గురుస్వామి పగడాల నాగు ఆధ్వర్యంలో జరిగింది. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నాయకుడు దూలం వినయ్‌కుమార్ పలువురు నాయకులు పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మేడూరి వెంకటేశ్వరరావు, మరీదు వసంతరావు, పుట్టి సుబ్బారావు, పేర్ని పృథ్వీ, సాక్షి సాయిబాబు, రాచూరి కుమార్, ఆది మురళి, రంగారావు, రామకృష్ణ, నాని, దివి సతీష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

గుడివాడరూరల్: గ్రామాల్లో ఉన్న సమస్యల పట్ల అధికారులు పరిష్కారానికి చొరవ చూపాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. స్థానిక మండల

సంక్షిప్త వార్తలు

పరిషత్‌కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం తొలగింపు పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ మాట్లాడుతూ మండలాభివృద్ధికి జెడ్పీ నిధులు తీసుకువచ్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఎంపీడీవో బీవై విష్ణుప్రసాద్, ఎంఏవో బోలెం అనంతలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

యూనివర్సిటీ చాంపియన్స్‌గా..

గుడ్లవల్లేరు: జేఎన్‌టీయూ కాకినాడ అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో ఛాంపియన్స్‌గా శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ విషయాన్ని గురువారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణకుమార్ విలేకరులకు తెలిపారు. ఈ నెల 11, 12వ తేదీల్లో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో తమ కళాశాలకు చెందిన మహిళలు 38 పాయింట్లు సాధించి బంగారు, వెండి పతకాలతో పాటు మహిళల ఓవరాల్ చాంపియన్ షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారన్నారు. చీరాల జేఎస్‌టీ యూనివర్సిటీ సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 13న నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో తమ కళాశాలకు చెందిన మహిళలు ఎనిమిది పతకాలు సాధించి బంగారు, వెండి పతకాలతో పాటు ఓవరాల్ చాంపియన్ రన్నర్స్ ఆఫ్ ట్రోఫీని కైవసం చేసుకున్నారని చెప్పారు. విజేతలను, శిక్షణ ఇచ్చిన పీడీలు ఎం.శివశంకర్, జి.వెంకటేష్, డి.పూజితను కాలేజీ సలహాదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండ రామారావు, అధ్యాపకులు అభినందించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

కైకలూరు: అగ్ని ప్రమాదం జరిగితే తక్షణం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఫైర్ ఆఫీసర్ క్రాంతికుమార్ ఆటపాక సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సీడబ్ల్యూసీ) సిబ్బందికి గురువారం అవగాహన కల్పించారు. సీడబ్ల్యూసీ గోడౌన్ మేనేజర్ పి.చిరంజీవి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

హైందవ శంఖారావం విజయవంతం చేయండి

కైకలూరు: జనవరి 5న విజయవాడలో చేపట్టిన 'హైందవ శంఖారావం' సభను హిందువులు జయప్రదం చేయాలని హైందవ శంఖారావం విభాగ్ నాయకులు కోనేరు దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. లోకుముడి దత్తాశ్రమంలో హైందవ శంఖారావం కైకలూరు ఖండ సన్నాహక సమావేశం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎఫ్ నాయకులు వీరమాచినేని రంగప్రసాద్, హైందవ శంఖారావం జిల్లా ప్రముఖ్ వంశీజీ, హైందవ శంఖారావం కైకలూరు ఖండ కన్వీనర్ వెంకటేశ్వరరావు, వీహెచ్‌పీ ఏలూరు జిల్లా కార్యదర్శి గద్దం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.